


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి



మెదక్


సంగారెడ్డి


సిద్ధిపేట


బుధవారం 1 మే 2024 పేజీలు 8


## రఘునందన్ రావుకి...
# ఓటుతోనే బుద్ధిచెప్పాలి
### ఎమ్మెల్యే హరీష్ రావు





సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని శివానుభవ మండపంలో మంగళ వారం రోజున మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి కి మద్దతుగా ఆటో యునియన్ కార్మికుల సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ముందస్తుగా మేడే శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక కార్మికుల హక్కులు కాల రాయబడ్డాయనీ ఆరోపించారు. -కార్మికుల వ్యతిరేక పార్టీగా బీజేపీకి ముద్ర పడిందన్నారు. బీజేపీ కార్మికుల హక్కులు కాపాడకుండ ఆదాని అంబానీలకు సహకరిస్తుందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన బాండ్ పెపర్ హామీలు వంద రోజుల్లో అమలు చేయలేదనీ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రమిసరి నోట్ లు రాశారు ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో గాడ్ ప్రామిజ్ లు చేస్తున్నారునీ ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ కు మళ్ళీ ఓటేస్తే వారి హామీలను ఆమోదించనట్లు అవుతుందన్నారు. వెంకట్ రాంరెడ్డి నీ గెలిపిస్తే కాంగ్రెస్ మెడలు వంచి హామీలు అమలు చెపిస్తామని అన్నారు. బాండ్ పేపర్ బౌన్స్ అయినా కాంగ్రెస్ కు ఓటు తో శిక్ష వేయాలనీ కోరారు. రాష్ట్రంలో ఆటో కార్మికుల జీవితాలు కాంగ్రెస్ పాలనలో రోడ్ నా పడ్డాయన్నారు.


వివరాలు 8లో


## స్ట్రాంగ్ రూం
# 'పరిశీలన'
### జిల్లా కలెక్టర్ మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోకసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం రోజున మెదక్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి (ఐఎఎస్) సిద్దిపేట పట్టణంలోని పొన్నాల శివారులో గల ఇందూరు కళశాలలో ఏర్పాటు చేసిన సిద్దిపేట నియోజకవర్గ ఈవీఎం స్ట్రాంగ్ రూం ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మనుచౌదరి తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశిలించారు. ముందుగా జిల్లా ఎన్నికల అధికారి సాధారణ పరిశీలకునికి పూల మొక్కను ఇస్తు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు ప్రకారం రిజిస్టర్, లాగ్ బుక్, ఇతర రికార్డుల మెయింటెనెన్స్ చెయ్యాలని, సిసి కెమెరాల పనితీరు పరిశీలించారు. 24/7 పటిష్ట బందోబస్తు విధులు నిర్వహించాలని కేంద్ర బలగ పోలిస్ అధికారులకు తెలిపారు. అనంతరం అసెంబ్లీ స్థాయి శిక్షణ అందించేందుకు ఉపయోగించే ఈవిఎం మిషన్ల స్రాంగ్ రుం, కమిషనింగ్ రూం లను పరీశిలించారు. సిద్దిపేట ఎఆర్ఓ, ఆర్డిఓ సదానందం కు ఈసిఐ మార్గదర్శకాల ప్రకారం పూర్తి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ జరగాలని సూచించారు.

## బిజెపి మెదక్ ఎంపీ అభ్యర్థి
## రఘునందన్ రావును గెలిపించుకుందాం
### – మండల పార్టీ అధ్యక్షుడు రాజా గౌడ్

రాయపోల్ ,మేజర్ న్యూస్. నిరుపేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు అందాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమవుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాజా గారి రాజా గౌడ్ అన్నారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయపోలు మండలం వడ్డేపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అలాగే హమాలి కార్మికులతో మాట్లాడి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. పదేళ్ల కాలంలో భారతదేశం అగ్రగామిగా నిలిచిందన్నారు. దేశంలో 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ బియ్యం, 75 ఏళ్లు నిండిన వారికి ఆయుష్మాన్ భారత్ అందిస్తున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మరోసారి కలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కేంద్రంలో బిజెపిని అధికారంలోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, యాదగిరి, చందు, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో...
# ఆసానికుంట





- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు
- కలెక్టర్ ఆదేశాలు చేసిన పట్టించుకోని అధికారులు
- మామూళ్ల మత్తులో టౌన్ ప్లానింగ్ అధికారులు
- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లగుర్ల లక్ష్మారెడ్డి

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో దర్జాగా కబ్జాలు జరుగుతున్న మున్సిపల్ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లగుర్ల లక్ష్మారెడ్డి అన్నారు.ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆసానికుంటలో జరుగుతున్న కబ్జాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...


వివరాలు 8లో

# హైదరాబాద్ ఉమ్మడి రాజధాని అంటే సహించం

## సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షులు గొంటి కుమార్ చౌదరి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం లేదా ఉమ్మడి రాజధాని అవుతుందని పేర్కొనడం కేటీఆర్ అవగాహన రాయిత్యానికి నిదర్శనమని సమైక్యాంధ్ర పరిరక్షణ సమితి పార్టీ జాతీయ అధ్యక్షులు గొంటి కుమార్ చౌదరి మండిపడ్డారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో పార్టీ నేతలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి గుండెకాయ లాంటి హైదరాబాదును రెండు తెలుగు రాష్ట్రాలకు రాజధాని చేస్తే సహించేది లేదని తెలిపారు. మోడీ, అమిత్ షా తాము మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తీసివేస్తామనడం, బడుగు బలహీన వర్గాల పట్ల వారికున్న నిబద్ధతకు నిదర్శనమని వెల్లడించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులు కాలాక... ఆకులు పట్టుకున్నట్టుగా ,బస్సు యాత్రతో మళ్లీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని చెప్పారు. తాను అధికారంలో ఉన్నప్పుడు రజాకారుల లాగా ప్రజలను వేధింపులకు గురిచేసిన సంగతి ప్రజలు ఇంకా మరిచిపోలేదని స్పష్టం చేశారు. ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పిన కేసిఆర్ గెలిచేవి తెలంగాణలో శూన్యమని ఎద్దేవా చేశారు. సికింద్రాబాద్ లో కిషన్ రెడ్డి గతంలో గెలిచిన, చేసిన అభివృాద్ధి శూన్యమని అన్నారు. ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తిని ప్రజలు ఎన్నుకునే అవకాశం లేదని నొక్కి చెప్పారు. కనుక రానున్న ఎన్నికల్లో కిషన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలువునిచ్చారు. ప్రజా నాయకుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ ను గెలిపించేందుకు తమ పార్టీ తరఫున ప్రచారం నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిత్యం ప్రజా సంక్షేమం కోసం ఆలోచిస్తూ ప్రాణాలను దేశం కోసం పణంగా పెడుతున్న కాంగ్రెస్ పార్టీకి, ఇండియా కూటమికి జాతీయ స్థాయిలో తాము మద్దతు తెలువుతున్నామని గొంటి కుమార్ చౌదరి ప్రకటించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలువు కోసం తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ ఓటర్లను చైతన్యం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బ్రహ్మయ్య, చిట్టిబాబు, సత్యనారాయణ, లక్ష్మి, శివకుమారి ,మనీ ,యోగి, అర్జున్ ,రామ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శోధనకు అంతర్జాతీయ సహకారం

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో కొరియా రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ గంగరాజు

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి : ఔత్సాహిక ఆధ్యాసకులు తమ పరిశోధనలను కొనసాగించడానికి అంతర్జాతీయంగా సహకారం లభిస్తోందని. దక్షిణ కొరియాలోని చుంగ్ అంగ్ విశ్వవిద్యాలయంలోని యానిమల్ బయోటెక్నాలజీ, బీఈటీ పరిశోధనా కేంద్రం రీసెర్చ్ ప్రొఫెసర్ డాక్టర్ గంగరాజు గెడ్డ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో 'బయోమెడికల్ అప్లికేషన్ల కోసం కార్బన్ 'డాట్స్ వర్తమాన పురోగతి' అనే అంశంపై మంగళవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అంతర్జాతీయంగా పరిశోధనలను ప్రోత్సహించడా నికి దక్షిణ కొరియా అపారంగా నిధులను వెచ్చిస్తోందని, అందుకోసం స్వదేశంలో మంజూరు చేస్తున్న నిధులను కొంతమేర తగ్గించినట్టు డాక్టర్ గంగరాజు తెలిపారు. అనే కాకుండా ఆసియా ప్రాజెక్టులు,ముఖ్యంగా సులేసియా, ఇండోనేసియా ,లెవాన్ల నుంచి కూడా చాలా పరిశోధనా ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. విదేశీ నిశ్వవిద్యాలయాలతో సహకారాన్ని పెంపొందించుకోవడానికి, పరిశోధన ప్రాజెక్టులను పొందడానికి ఉన్నుడే పరిశోధన పత్రాల ప్రచురణం ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. సూక్ష్మ పదార్థాం బయోమెడికల్ అప్లికేషన్ల గురించి ఆయన ప్రసంగిస్తూ, కార్బన్ డాట్స్, వాటి వినియోగం, డ్రగ్స్ లోడింగ్, డెలివరీ మెకానిజమ్స్ వంటి వాటిని డాక్టర్ గంగరాజు వివరించారు. అలాగే కార్బన్ చుక్కల చికిత్సా లక్షణాలు, సంశ్లేషణ పరిస్థితుల ఎంపికపై ఆధారపడి ఉంటాయన్నారు. ఔషధ మొక్కల నుంచి ఉత్పన్నమైన బయోయాక్టివ్ సమ్మేళనాలను గుర్తించడం, వాటి చికిత్సా



సామర్థ్యాన్ని అన్వేసించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. తొలుత, ఫార్మసీ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ అతిథిని స్వాగతించి, ఆహుతులకు పరిచయం చేశారు. వారు సంధించిన పలు ప్రశ్నలకు డాక్టర్ గంగరాజు జవాబులిచ్చి ఆకట్టుకున్నారు.

# కాసానిని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇస్తాం

## కాసానికి మద్దతుగా మియాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే గాంధీ ప్రచారం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలువునకు ప్రతి ఒక నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ళ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్కు మద్దతుగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ, పలు కాలనీలలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేసి బీఆర్ఎస్ పార్టీ కరపత్రాలను ఇంటింటికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని, మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు అని ఎమ్మెల్యే గాంధీ విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటువేసి గెలిపించాలని ఎమ్మెల్యే గాంధీ ప్రజలను కోరారు. ఈ



కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## గుట్టుగా గేమింగ్ అడ్డా నిర్వహిస్తున్న లేడీ డాన్

### 9 మందిని అరెస్టు చేసిన పోలీసులు



రాయదుర్గం,మేజర్ న్యూస్ : ఈజీ మనీకి అలవాటుపడిన ఓ కేలేడీ డాన్.. ఏకంగా ఇంట్లోనే జూదం దుకాణం ఓపెన్ చేసింది. వ్యాపారస్తులను టార్గెట్ చేసి వారిని గేమింగ్లోకి దింపుతోంది. పక్కా సమాచారం అందుకున్న సైబరాబాద్ ఎస్ఓటి పోలీసులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నగరానికి చెందిన మాధవి అనే మహిళ బడా వ్యాపారులకు వల వేసి వారిని గేమింగ్ (మూడు ముక్కలాట)లోకి దింపుతోంది. రాయదుర్గం పీఎస్ పరిధిలోని ఖాజాగూడలోని అట్లాంటిక్స్ అపార్ట్మెంట్లో గుట్టుగా గేమింగ్ స్థావరాన్ని ఏర్పాటు చేసింది.గత కొంత కాలంగా అక్రమంగా గేమింగ్ నిర్వహిస్తోంది. హైదరాబాద్లోని వివిధ ప్రాంతాల నుంచి ఫంటర్స్ను పిలిపించి పెద్దఎత్తున గేమింగ్ నిర్వహిస్తోంది. ప్రతి ఆటకు రూ 1000 చొప్పున ఆర్గనైజర్ ఫీజును వసూలు చేస్తుంది. ఇలా రోజులో సుమారు 100 పైగా గేములు నిర్వహించి పెద్ద ఎత్తున డబ్బులు సంపాదిస్తోంది. వారికి ఇంట్లోనే మద్యం కూడా సరఫరా చేస్తూ అసాంఘిక కార్యకలపాలకు పాల్పడుతోంది.ఇటీవలే కొంతమంది బడాబాబులు గేమింగ్లో రూ.లక్షలు నష్టపోయారు. దీంతో సమాచారం అందుకున్న టాస్కోర్స్ పోలీసులు ఖాజాగూడలోని గేమింగ్ స్థావరంపై ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడుల్లో రూ.62 వేల నగదు, 11 సెలఫోన్లు, ప్లేయింగ్ కార్డ్స్ సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు రాయదుర్గం పోలీసులు 9 మందిని అరెస్ట్ చేసి వారిపై గేమింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు.

## పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించి పార్లమెంట్‌కు పంపుదాం

### అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్‌యాదవ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేపూల శ్రీకాంత్‌యాదవ్ అన్నారు. లొకసభ ఎన్నికల సందర్భంగా పార్టీ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం కార్పోరేషన్‌లోని 15,28వ డివిజన్‌లలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...10 ఏళ్లు బీఆర్ఎస్ పాలనలో ప్రజల సొమ్మును దొచుకున్నారని ఆరోపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని పేదలను దోచుకున్నా బీఆర్ఎస్ నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రం ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలను అందివ్వలేని బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మోసపూరిత మాటలతో ప్రజలను మాయ చేయడానికి వస్తున్న బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులకు ఓటు అనే ఆయుదంతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో జవహర్ నగర్ ఎలాంటి అభివృద్ధికి నోచుకోక మురికి కూపంలా మారిందన్నారు. మన కార్పోరేషన్ ప్రజల సమస్యలు లేకుండా మరింత అభివృద్ధి జరగాలంటే తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్నం సునీతను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్, సినియర్ నాయకులు మందుల రజిత, సుగుణ, లత, భాగ్య, అనసూయ, సునీత, బూడిద వెంకటేష్, రమేష్‌చారి, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, రాజుయాదవ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వెంకట్ రామ్ రెడ్డి గెలుపు మెదక్ అభివృద్ధికి మలుపు

- బిఆర్ఎస్ గెలిచే మొదటి సీటు మెదక్
- జిన్నారం మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి
- గడపగడపకు ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు



జిన్నారం మేజర్ న్యూస్:అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా వైఫల్యం చెందిందని పార్లమెంటు ఎన్నికల్లో గెలిపిస్తేనే హామీలు అమలవుతాయని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించడం మరోసారి ప్రజలను మోసగించేందుకేనని మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా.. మంగళవారం బొల్లారం పురపాలక సంఘంలోని గడపగడపకు ఓల్డ్ విలేజ్ హనుమాన్ మందిరం నుండి కొలన్ బాల్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పదేళ్లపాటు ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని.. నేడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో పాటు సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ కి ఓటు వేయాలని అత్యధిక మెజార్టీతోని బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఢిల్లీకి గులాం గిరి చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం అత్యంత ఆవశ్యకమని అన్నారు. సమర్థుడు, పరిపాలన దక్షుడు, ఉమ్మడి జిల్లా పై సమగ్ర అవగాహన కలిగిన వెంకట రామిరెడ్డిని గెలిపిస్తే మెదక్ అభివృద్ధికి నిరంతరం పాటు పడతారని తెలిపారు. పదేళ్ల కాలంలో ప్రతిపక్ష పార్టీలను ఏ విషయంలోనూ ఇబ్బంది పెట్టలేదని.. ఇందుకు పూర్తి విరుద్ధంగా కాంగ్రెస్ పార్టీ గత ఐదు నెలల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో అధికారం ఎవరికి శాశ్వతం కాదని.. ఇది కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యకర్తలే వెన్నుముకగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీ.. ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తుందని తెలిపారు. బూత్ స్థాయి నుండి ప్రచారం గడపగడపకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు వి. హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు వి. వేణు పాల్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, బి. సంధ్య జైపాల్ రెడ్డి, సతీష్, బాలమణి రత్నం, బీరప్ప యాదవ్, సీనియర్ నాయకులు,వి. యాదిరెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి,యాదగిరి, శ్రీకాంత్ చారి, కార్యకర్తలు భారీ సంఖ్యలో గడపగడప ప్రచారంలో పాల్గొన్నారు.

# జిల్లా విద్యాధికారిని శాలువాతో సన్మానించిన టిఎస్‌యూటి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పదవతరగతి ఫలితాలలో సిద్దిపేట జిల్లా 98.65% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో రెండవ స్థానం సాధించడంలో కీలక పాత్ర పోషించిన జిల్లా ఉపాధ్యాయ బృందం తో పాటు జిల్లాలోని మండల విద్యాధికారులను, మండల నోడల్ అధికారులను, అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను విద్యా సంవత్సరం ప్రారంభం నుండి చివరి వరకు సమన్వయం చేస్తూ జిల్లాను రాష్ట్ర రెండవ స్థానంలో నిడబెట్టిన జిల్లా విద్యాధికారి శ్రీనివాసరెడ్డి ని మంగళ వారం రోజున సిద్దిపేట మానవ వనరుల కేంద్రం (ఎం ఆర్ సి) లో టీఎస్ యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా కమిటీ పక్షాన జిల్లా ప్రధాన కార్యదర్శి తప్పెట్ల యాదగిరి కలసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలోని మండల విద్యాధికారులకు, ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి పీ .రామస్వామి, కొండపాక మండల విద్యాధికారి పీ.శ్రీనివాస్ రెడ్డి, ఏ సి ఈ జీ లక్ష్మయ్య, ఉపాధ్యాయులు వీరేశం ,ఎంఐఎస్ కోఆర్డినేటర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పదిలో మరోసారి సత్తా చాటిన సిద్దిపేట

- రాష్ట్రంలోనే రెండో స్థానం
- వరుసగా ఐదు సార్లు అగ్రస్థానంలో సిద్దిపేట..
- పరీక్షల్లో ఉత్తిర్ణత కాకపోతే బాధపడాల్సిన అవసరం లేదు... ఎవరు ధైర్యాన్ని కోల్పోయి తీవ్ర చర్యలకు పాల్పడొద్దు.. తల్లి తండ్రులు ప్రేమ తో వ్యవహరించాలి...
- విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు, విద్యాశాఖ అధికారులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీశ్ రావు



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పది ఫలితాల్లో సిద్దిపేట జిల్లా విద్యార్థులు గత స్ఫూర్తిని చాటి చెప్పారు. సిద్దిపేట జిల్లా మరో సారి రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలిచేలా సత్తా చాటారు. సిద్దిపేట జిల్లా రెండవ స్థానంలో నిలిచింది.. గత సంవత్సరం కంటే ఉత్తీర్ణత శాతం పెరిగింది.గత సంవత్సరం 98.65% ఉత్తీర్ణత శాతం రాగ ఈ సంవత్సరం 98.68% తో గత సంవత్సరం కంటే 0.3% పెరిగింది..ఇది మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు నిరనీతరం పర్యవేక్షణ , విద్యార్థులకు డిజిటల్ క్లాస్ లు, ప్రత్యేక తరగతులు, తల్లి తండ్రులకు ఉత్తరం అదేవిధంగా కాన్ఫరెన్స్ ద్వారా నింపిన ఆత్మవిశ్వాసం తో పదిలో పంథా తగ్గలేదు . అదే స్ఫూర్తితో మరో సారి రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచింది... అంతకు ముందు రెండు సంవత్సరాలు 2, 3 స్థానాలు, ఆ తర్వాత 1వ స్థానం, గత ఏడాది రెండో స్థానంలో నిల్వగా ఈ సారి కూడా గత స్థాయిని పదిలంగా ఉంచుకొని వరుసగా ఐదు సార్లు రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచింది. అభివృద్ధి లో సిద్దిపేట అగ్రస్థానంలో ఉండటం ఎంత ముఖ్యమో విద్య లో ముందు ఉండాలనే హరీష్ రావు సంకల్పానికి నిదర్శనం.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తీర్ణులు కాకపోయేంత మాత్రాన జరిగిన నష్టం ఏమీ లేదనీ, మరోసారి పరీక్ష రాసి పాస్ కావచ్చు నని, ఎవరు తీవ్ర చర్యలకు పాల్పడవద్దని విద్యార్థులకు మనవి చేశారు. తల్లిదండ్రులు పిల్లల్ని మందలించకుండా ప్రేమతో వ్యవహరించాలని సూచించారు. జిల్లా గౌరవాన్ని నిలబెట్టారనీ హర్షం వ్యక్తం చేశారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఫలితాలు సాదించడం కృషి చేసిన జిల్లా విద్యా శాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు శుభాకానీక్షలు తెలిపారు.

# అక్రమ మద్యం పట్టివేత



మిరుదొడ్డి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన బత్తిని స్రవంతి భర్త కృష్ణ తన ఇంట్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మంగళ వారం రోజున ఆమె ఇంట్లో ఉంటే తనిఖీ చేయగా 12 రాయల్ చాలెంజ్ బీరు బాటలు మరియు 10 కింగ్ఫిషర్ బీర్ బాటిళ్లు మొత్తం 22 బీరు బాటలు లభించగా స్రవంతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరశురాములు తెలిపారు.

# పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రభంజనం



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : నేడు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో మద్దూర్, దూల్మిట్ట మండలాల పాఠశాలలో చదివే విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు ప్రభంజనం కనబరిచారు. మద్దూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో చదివే బొప్పే ప్రణీత, అర్జుల ప్రసన్న, ఇరుమల్ల అఖిల, తౌట హర్షిత, బైరాన్ పల్లి పాఠశాలకు చెందిన ధరావత్ గణేష్ అను విద్యార్థులు 10/10% జిపిఏ సాధించి ఉత్తీర్ణత కనబరిచారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, వివిధ గ్రామాల హైస్కూల్లో చదివే విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ పాఠశాలల సత్తా చాటారు. దీంతో పలువురు మండల అధికారులు, పాఠశాలల ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు విద్యార్థులను అభినందించారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం



మద్దూర్/మేజర్ న్యూస్ : మద్దూర్ మండల పరిషత్ కార్యాలయంలో మే 1న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు మంగళవారం ఎంపీడీవో రామ్మోహన్ ఒ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ మే 1 బుధవారం రోజు మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అధ్యక్షతనగా ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సీఎం రేవత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

సిద్దిపేట పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్.

కాంగ్రెస్ అభిమానులు. శ్రేణులు స్వచ్ఛందంగా హాజరుకావాలి.



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో మే నెల 2న జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో. కార్నర్ మీటింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు 43 వార్డులకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధులు గెలిపించాలని సిద్ధిపేట పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉందని అన్నారు. సిద్దిపేట నియోజవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ప్రజలకు శుభ సందేశం ఇవ్వనున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఐదు గ్యారంటీ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెల్లిందని అన్నారు. పదేళ్లు కేంద్రంలో ఉన్న బిజెపి ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేదని అన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామని మతం పేరిట వస్తున్న బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కోపంగా మార్చిన బిఆర్ఎస్ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. బిఆర్ఎస్ బిజెపి రెండు తోడుదొంగలని ఆ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. దేశ ప్రజలంతా కాంగ్రెస్ వైపు ఉన్నారని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం రావడం ఖాయమని అన్నారు. కవిత జైలు నుంచి విడుదల చేయించేందుకే బిజెపితో బిఆర్ఎస్ పార్టీ కుమ్మక్కు అయిందని అన్నారు. తెలంగాణ రాష్టంలోని 17 ఎంపీ సీట్లలో బిఆర్ఎస్ పార్టీ గెలిస్తే కేంద్రంలో అధికారంలోకి వస్తుందా అని అన్నారు. గెలిచిన ఎంపీ సీట్లను మోది కాళ్ళ కింద బేరం పెట్టి కవితను జైలు నుంచి విడిపించేందుకే కేసీఆర్ కుట్ర పడుతున్నారని అన్నారు. రైతులు పేదల కడుపు కొట్టిన వెంకటరామిరెడ్డికి ఓట్లు అడిగే కనీస అర్హత లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ,గంప మహేందర్ రావు మార్క సతీష్ గౌడ్, దేవులపల్లి యాదగిరి ,గంప మహేందర్రావు ,సాకి ఆనంద్, బుచ్చిరెడ్డి ,రియాజ్, నాయిని నరసింహారెడ్డి ,ముద్దమ్ లక్ష్మి, దాస అంజయ్య ,పూజల గోపి, తప్పెట శంకర్ ,గయాజుద్దీన్, హర్షద్ ,రషాద్ తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఈఎస్ఐ సేవలు బహు దూరం

ఈఎస్ఐ కేంద్రాన్ని బాచుపల్లి నుంచి బొల్లారం మున్సిపల్ కు తరలించాలి కార్మికుల విజ్ఞప్తి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలంలోని కాజీపల్లి,గడ్డపోతారం, తో సహా ఐడిఏ బొల్లారం మున్సిపల్ పారిశ్రామిక వాడలోని పరిశ్రమ కార్మికులకు ఈఎస్ఐ వైద్య సేవలు అందని ద్రాక్ష లాగే మారుతున్నాయి.కాజిపల్లి, గడ్డపోతారం, బొల్లారం పారిశ్రామిక వాడల్లో 80,000 వేల పైచిలుకు కార్మికులు వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్నారు.వందల సంఖ్యలో పరిశ్రమలు ఉన్న ఏదైనా వైద్య సహాయం అవసరం వస్తే మాత్రం బహు దూరం ప్రయాణించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని స్థానిక కార్మికులు వాపోతున్నారు.బాచుపల్లి లోని ఈఎస్ఐ కేంద్రానికి వెళ్లాలంటే ప్రయాణం భారంగా మారుతుంది. తక్షణమే ఈఎస్ఐ సేవలను బాచుపల్లి నుంచి బొల్లారం మున్సిపల్ కు తరలించాలని కార్మికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు ఈఎస్ఐ వైద్య సేవలను బొల్లారంలో ఏర్పాటు చేయాలని ఎన్నో రోజులుగా కోరుతున్నారు. ఇప్పటికే బొల్లారంలోని స్మశాన వాటిక ఎదురుగా నిర్మించిన ఈఎస్ఐ భవనం నిరుపయోగంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడే వైద్య సేవలను అందించేలా అన్ని సౌకర్యాలను కల్పించాలని స్థానిక కార్మికులు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.



# పోగొట్టుకున్న మొబైల్‌ను బాధితునికి

## అందజేసిన ఎస్సై రవికాంత్ రావు



అక్బర్ పేట / భూనీపల్లి, మేజర్ న్యూస్ : పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి భూంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రవికాంత్ రావు మంగళ వారం రోజున తన కార్యాలయంలో అందజేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బోయ ప్రవీణ్ అనే వ్యక్తి తన వివో మొబైల్ ఫోను ను రెండు నెలల కింద వీరారెడ్డిపల్లి గ్రామంలో పోగొట్టుకున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన www.ceir.gov.in అనే వెబ్సైట్లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడు. వెంటనే ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం భూంపల్లి పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ను స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి అందజేయడం జరుగుతుందన్నారు. ఎవరైతే ఫోన్ కోల్పోయిన వారు వెంటనే ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి తొందరగా పొందుతారని తెలిపారు.

# టెన్త్‌లో వంద శాతం ఉత్తీర్ణత..



మేజర్ న్యూస్, నంగునూరు:- నంగునూరు మండలంలోని వివిధ ఉన్నత ఉన్నత పాఠశాలల్లో చదివిన విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో వంద ఉత్తీర్ణత సాధించినట్లు ఇంచార్జ్ ఎంఈఓ యాదవ రెడ్డి తెలిపారు.మండలంలో 8 ఉన్నత పాఠశాలలు, నర్మెట కేజీబీవీ తో పాటు ఆదర్శ పాఠశాల అక్కినపల్లి లో 363 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 363 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఈసారి టెన్త్ ఫలితాల్లోమొత్తం 23 మంది 10 జిపిఏ సాదించారని చెప్పారు. నంగునూరు నుంచి 6,నర్మెట్ట8 ,అక్కేనపల్లి మోడల్ స్కూల్ 3, మగ్దూంపూర్ 2, గట్ల మాల్యాల అంక్షాపూర్, రాజగోపాల్ పేట , పాలమాకుల హై స్కూల్లో ఒక్కొక్కటి చొప్పున 10 జీపీఏ సాధించినట్లు తెలిపారు. నంగునూరు హై స్కూల్ నుంచి కదురూ శ్రీహర్ష, తేజస్విని, కడారి కృషిత, గౌరబోయిన అక్షయ, సొప్పరిహారిక,గరిపల్లి వైష్ణవిలు 10 జిపిఎ సాదించారు.అలాగే నర్మెట హై స్కూల్ నుంచి గట్టు హారిక, పిల్లి శివకుమార్, తెలుగు మీడియంలో బందారం వర్ష, కోల్పుల వైష్ణవి, రేకులపల్లి శృతి, గెల్లు పవన్, కలకుంట్ల శ్రీనివాస్, సల్లారం దుర్గాప్రసాద్ రెడ్డి, కోత్వాల్ రామలింగేశ్వరి, మగ్దంపూర్ నుంచి ఉగ్గి వెంకటేశ్, రాజగోపాలపేట నుంచి ఖాతా అనూష, పాలమాకుల నుంచి ర మావత్ అరవింద్ , అంక్షపూర్ ఎన్ శైలు, గట్ల మల్యాల కే రిషిత, అక్కేనపల్లి మెడల్ స్కూల్ నుంచి మోటం త్రిపుర, తోకల ధనుష,మీనాక్షి, అనే విద్యార్థులు 10 జిపిఏ సాధించినట్లు తెలిపారు, ఈ సందర్భంగా 10 జిపిఏ సాధించిన విద్యార్థులను మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ,ప్రజాప్రతినిధులు పలువురు అభినందించారు.

# ఎస్సెస్సీలో విద్యార్థుల ప్రతిభ



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ఎస్సెస్సీ పరీక్షా ఫలిథాలలో మండల విద్యార్థులు ప్రతిభ చాటారు. మండల వ్యాప్తంగా 90.4 శాతం ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం వెల్లడైన ఫలిథాలలో పేటలోని మోడల్స్కూల్ విద్యార్థులు సచితశ్రీ (9.8), ఏ.శివాణి (9.7), ఎ భార్గవి(9.7), కీర్తన (9.7)తో పాటు నందిని(9.7) జీపి సాధించారు. మండలంలోని ఆయా పాఠశాలలో 321 మంది విద్యార్థులకు గాను 290 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించరు

# కార్మిక వ్యతిరేక,మతోన్మాద బిజెపిని ఓడించండి : సి ఐ టి యు

- వామపక్ష లౌకిక శక్తులను బలపరచండి.
- ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి.



దుబ్బాక మేజర్ న్యూస్: దుబ్బాక మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం కరపత్రం విడుదల చేశారు అనంతరం సిఐటియు జిల్లా కోశాధికారి జి.భాస్కర్ మాట్లాడుతూ బిజెపి 10 సంవత్సరాల పాలన దేశ ప్రజానీకాన్ని కార్మిక వర్గాన్ని మోసగించిందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు, ద్రవ్యోల్బనం నిరుద్యోగం వంటి కీలక సమస్యలను కార్మికులను ఇతర ప్రజానీకాన్ని చుట్టుముట్టాయని కార్మికుల ఆర్థిక సమస్యలతో పాటు దేశ ప్రజలు ప్రజాస్వామ్యం ఫెడరల్ స్ఫూర్తి రాజ్యాంగ హక్కులు లౌకికతత్వం సామాజిక న్యాయం వంటి కీలక సవాళ్లు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని పోరాడుతుంటే బీజేపీ ప్రభుత్వము మాత్రం ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ రోజుకు 178/- రూపాయలు ఉంటే సరిపోతుందని నిర్ణయించడం దుర్మార్గమని అన్నారు. కార్పొరేట్ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని విమర్శించారు.వీటివలన యూనియన్ పెట్టుకునే హక్కు సమ్మె వేసే హక్కు రద్దు అయి 8 గంటల పని విధానం రద్దుచేసి 12 గంటలకు పెంచే విధంగా నిర్ణయం చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చి మోసం చేస్తుందని స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేలకోట్ల లాభాలు కట్టబెట్టే కుట్రలు చేస్తుందని దీనివల్ల రైతాంగానికి విద్యుత్ వినియోగదారులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ఎం వీ యాక్ట్ 2019 చట్ట సవరణ ద్వారా దేశంలో 16 కోట్ల మంది రవాణా రంగ కార్మికులకు ఉపాధిని దెబ్బతీసిందని విమర్శించారు. ఈ పదేళ్ల కాలంలో దేశంలో లక్షా మూడు వేళ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఈ పాపం బిజెపి ప్రభుత్వానిదే అని విమర్శించారు. రైతులకు వ్యతిరేకమైన చట్టాలు తీసుకొచ్చి పోరాడుతున్న రైతుల పైన దాడుల దౌర్జన్యాలు చేసి 750 మంది రైతుల ప్రాణాలు తీసిన దుర్మార్గమైన పరిస్థితి బీజేపీ దని విమర్శించారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు హామీ ఇచ్చి మోసగించిందని దేశంలోఎన్నడూ లేని విధంగా నిరుద్యోగశాతం పెరిగిందన్నారు.శ్రామికుల నిజ వేతనాలు 20% తగ్గిపోయి, బడా కార్పోరేట్ వాస్తవ ఆదాయం వందల రెట్లు పెరిగిందని దీనికి బిజెపి ప్రభుత్వం వదానాలే కారణం అని విమర్శించారు. నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు ప్రజలు మోయలేని భారంగా మారాయని విమర్శించారు.స్విస్ బ్యాంకులో నల్లధనాన్ని వెనక్కు తెచ్చి ప్రతీ ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు డిపాజిట్ చేస్తానన్న వాగ్దానం కూడా మోసగించారని గుర్తు చేశారు.ప్రభుత్వ విద్యా వైద్యా రంగాలను ప్రైవేట్ కార్పొరేట్లకు అప్పగిస్తూ దేశ ప్రజలకు దూరం చేస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థలను గుండుగుత్తగా విదేశీ, స్వదేశీ కార్పొరేట్లకు అప్పగిస్తుందని విమర్శించారు. ఈ స్థితిలో ప్రజల దృష్టి మళ్లించేందుకు కుల మత ప్రాంతీయ వైశ్యాలను రెచ్చగొడుతూ ఇతర మతాల పట్ల విద్వేశం రెచ్చగొడుతున్నారని విమర్శించారు.దళిత గిరిజన మైనార్టీ తరగతులపై మూకుమ్మడి దాడులు జరుగుతున్నాయని ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ తో సహా బీజేపీ పాలిత రాష్ట్రాలు అన్నిటిలోనూ మహిళలపై అత్యాచారాలు దాడులు యదేచ్చగా కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలక్టోరల్ బాండ్ల పేరుతో బిజెపి పార్టీకి 8262 కోట్ల రూపాయలు బిజెపి ఖాతాల్లో జమ కావడం అంటే అవినీతి ఏ స్థాయిలో ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందని అన్నాను.బీజేపీ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను ప్రజాసంఘాలను నిర్బంది స్తుందని ప్రశ్నించే వారిపై ఉపా లాంటి క్రూరమైన చట్టాలను ప్రయోగించి నిర్బంధిస్తున్నదని ప్రజాస్వామ్య హక్కులను హరిస్తూ సిబిఐ ఈడి లాంటి చట్టబద్ధ సంస్థలను కూడా బిజెపి తమ రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు దుర్వినియోగ పరుస్తున్నదని అన్నారు. రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారని అన్నారు.ఈ నేపథ్యంలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కార్మిక వ్యతిరేక కార్పొరేట్ మతోన్మాద బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని కార్మిక వర్గానికి, ప్రజానీకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్ కార్మికులు రాజిరెడ్డి రాములు స్వామి రాజు నరసింహులు సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ రోడ్డు షోని విజయవంతం చేయండి

## గడపగడపకు గత పదేళ్ల అభివృద్ధిని వివరించండి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:మే 8వ తేదీన పటాన్చెరులో నిర్వహించ తలపెట్టిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రోడ్డు షోని విజయవంతం చేయాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య ప్రజా ప్రతినిధులు, నాయకుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ మే 8వ తేదినసాయంత్రం పటాన్చెరులో నిర్వహించ తలపెట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్ షో కార్యక్రమంపై నాయకులతో చర్చించారు.మండల పరిధిలోని ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు, నాయకులు రోడ్ షో కి హాజరయ్యేలా చూడాలని కోరారు. రాబోయే 11 రోజుల పాటు ప్రతిరోజు ఇంటింటి ప్రచారం చేపట్టి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు రాజేష్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కవులపై దాడి హేయమైన చర్య



బెజ్జంకి, సూర్యన్యూస్: వరంగల్లోని కాకతీయ విశ్వవిద్యాలయంలో ఆదివారం జరిగిన "లౌకిక విలువలు సాహిత్యం" సదస్సును ఫాసిస్ట్ మూకలు అడ్డుకోవడం హేయమైన చర్య అని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి బోనగిరి రూపేష్ ఒక ప్రకటనలో మంగళవారం ఖండించారు. కవులు డాక్టర్ పసునూరి రవీందర్,నరేష్ కుమార్ సూఫీ,మెర్సీమార్గరెట్,ప్రొఫెసర్ కాత్యాయిని విద్మహే,సైబాబా, భూపతి వెంకటేశ్వర్లను అసభ్య పదజాలంతో దూషిస్తూ వారిపై దాడి చేసి గాయపరిచిన పాసిస్ట్ మూకలను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని బోనగిరి రూపేష్ డిమాండ్ చేశారు.

# పదవ తరగతి ఫలితాల పట్ల. హర్షం వ్యక్తం చేసిన పిఆర్టియు సిద్దిపేట జిల్లా శాఖ

## ప్రణాళికతో ఉత్తమ ఫలితాలకు కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారికి పీ ఆర్ టి యూ సన్మానం



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా ద్వితీయ స్థానం సాధించిన సందర్భంగా పి ఆర్ టి యు సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జిల్లా రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం సాధించిన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ని పి ఆర్ టి యు సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు తినిపించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫలితాల సాధనకు నిరంతరం అంకితభావంతో కృషి చేసిన ప్రధాన ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ లు ప్రత్యేక అధికారులు ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రణాళికలో ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులు చేయడంలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇది సమిష్టి కృషి ఫలితం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యత తో పాటు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం సురేందర్ రెడ్డి రాయపోలు మండల శాఖ అధ్యక్షులు బొల్లం రాజశేఖర్ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పార్థసారథి అక్బర్ పేట మండల శాఖ అధ్యక్షులు సిద్ధి వెంకటేష్ మిర్దొడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన

## – పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు



కోహెడ మేజర్ న్యూస్:పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కోహెడ మండల తీగలకుంటపల్లి గ్రామంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని పాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వాడవాడకూ తిరుగుతూ తెలంగాణ ఉద్యమకారుడు, కరీంనగర్ అభివృద్ధి సాధకుడు, నిత్యం ప్రజల మధ్యన ఉండే నేత బోయినిపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమయిందని పార్లమెంటు ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని దేవేందర్ రావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మయ్య,మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్,పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపెల్లి రవీందర్ నాయకులు, వట్టిపల్లి మాధవరెడ్డి, దాశెట్టి ఆసిరెడ్డి, గొట్టం తిరుపతిరెడ్డి, రేవోజు రాజమౌళి,చల్ల శ్రీనివాస్ రెడ్డి, తాడిచెట్టి రాజు, జాలిగం ఎల్లయ్య, కోతి శ్రీకాంత్,సిరిగిరి సంజీవరెడ్డి,శ్రావణపెల్లి రాజేశం,వేల్పుల కొమురెల్లి, బాకూర్ మహేందర్, ఎండి చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం

## మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం : చున్ను పాషా



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృాఎద్ధి , సంక్షేమం సాధ్యమవుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చున్ను పాషా అన్నారు. మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం మూసాపేట్ లో చున్ను పాషా ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. బిజెపి టిఆర్ఎస్ ఒకటేనని ఆ పార్టీలు ఎన్ని కుతంత్రాలు చేసినా మల్కాజిగిరిలో కాంగ్రెస్ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యపడుతుందన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సునీత మహేందర్ రెడ్డి గెలువు కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుల పనిచేసే అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, నరసింహ యాదవ్, సంతోష్, వెంకటేష్ యాదవ్, శ్రీను, శేఖర్, నయీమ్, సచిన్, జాకీర్ ,పాషా, టింకు, షకీల్, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి బిఆర్ఎస్‌ను గెలిపిస్తుంది : కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో చేపట్టిన అభివృాఎద్ధి పథకాలే బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపిస్తాయని బాలాజీ నగర్ కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు అన్నారు. మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ విజయమే ధ్యేయంగా.. బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు బాలాజీనగర్ లోని ఎల్.ఐ.జి ఏం.ఐ.జి కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి స్థానిక వ్యక్తి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవా దృాఎక్పథంతో ఎన్నో కార్యక్రమాలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు అని అన్నారు. వారు బిఆర్ఎస్ పార్టీ నుంచి పార్లమెంట్లో తన గళాన్ని బలంగా వినిపించే వారిగా ఉంటారని తెలిపారు. లక్ష్మారెడ్డి కి ఓటు వేసి విజయం చేకూర్చాలని డివిజన్ ప్రజలను ఆమె కోరారు.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో... స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు కృాఎషితో కూకట్ పల్లి నియోజకవర్గంలో బాలాజీనగర్ డివిజన్ కు నిధులు కొరత రాకుండా అన్ని మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చూసుకున్నారని ఆన్నారు. అందుకనే రాగిడి లక్ష్మారెడ్డికి డివిజన్ నుండి అఖండ మెజారిటీ ఇద్దామని పిలువునిచ్చారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల



బాబురావు , డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ , కార్యదర్శి వెంకటేష్ చౌదరి , నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనితా శ్రీపాద , డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణా శెట్టి , సీనియర్ నాయకురాలు సావిత్రి, సీనియర్ నాయకులు వెంకట్రావు , పవన్ కుమార్,సుభాష్ గౌడ్, ఏట్టయ్య ,రవీందర్ రెడ్డి, నరసింహారావు, వెంకటేశ్వరరావు, రమణ, లక్ష్మణ్, శంకరయ్య, రమేష్ గౌడ్, జస్వంత్, ఆరోగ్య రెడ్డి, సురేష్ గౌడ్, కొండల్ రెడ్డి, ములుగు మధు, కిషన్, సుధీర్, పృాఎథ్వీరాజ్, మల్లారెడ్డి, నవీన్ గౌడ్, గోపి, జూకంటి శ్రీకాంత్, సిద్ధు, నరసింహ, సులోచన, అనిత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో డా.రంజిత్ రెడ్డికి భారీ మెజార్టీతో గెలుపు ఖాయం : కార్పొరేటర్ పూజిత గౌడ్





హఫీజ్ పెట్ ,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని హఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ అన్నారు.మంగళవారం ఆమె చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డా.రంజిత్ రెడ్డికి మద్దతుగా డివిజన్ పరిధిలోని ఉషోదయ కాలనీలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలవాలని,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# సంక్షేమ పథకాలే బిజెపిని గెలిపిస్తాయి : అరుణ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన అభివృాఎద్ధి పనులు.. ప్రజా సంక్షేమ పథకాలు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని భాగ్యనగర్ కాలనీ శక్తి కేంద్రం ఇంచార్జి అరుణ్ కుమార్ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలో భాగ్యనగర్ కాలనీ శక్తి కేంద్రం ఇంచార్జ్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో 513, 514,515,516,519 బూతులలో ఓటర్ల ను కలసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలువు కోసం కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని మళ్లీ ప్రధానమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. 9 ఏళ్ల కాలంలో దేశంలో నరేంద్ర మోడీ ప్రధానిగా బిజెపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మరోసారి బిజెపికి ఓట్లు వేయాలని కోరారు. అదేవిధంగా చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రసాద్, హరిబాబు కార్తీక్ , అజయ్ బిజెపి, బీజేవైఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గౌలికార్ ఆశిష్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవి లత ను ఓటు వేసి గెలిపించాలని సైదాబాద్ డివిజన్ బూత్ నెంబర్ 12లో గౌలికర్ ఆశిష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆశిష్ ఇంటింటికి వెళ్లి బిజెపి కి ఓటు వేసి గెలిపిస్తే వచ్చే సంక్షేమ పథకాలు మరియు అభివృాఎద్ధి పనులను గురించి వివరించారు.మే 13న ప్రతి ఒక్కరూ బిజెపి కి ఓటు వేసి హైదరాబాద్ ను భాగ్యనగర్ గా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి బహుమతిగా ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంధ్య రాణి సైదాబాద్ మహిళా మోర్చా అధ్యక్షురాలు, నీరజ, సీత మహాల్క్ష్మి, దివాకర్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సంతోష్ నగర్ డివిజన్‌లో హైదరాబాద్ ఎంఐఎం పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ ప్రచారం



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::యాఖుత్ వుర నియోజకవర్గం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ సంతోష్ నగర్ డివిజన్ లో హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.డివిజన్ ప్రజలందరికీ ఎంఐఎం పార్టీ ని గెలిపిస్తే వచ్చే సంక్షేమ పథకాలు మరియు అభివృాఎద్ధి పనుల గురించి ఒకటి ఒకటిగా వివరించారు.ప్రతి ఒక్కరు ఓటు వేసి ఎంఐఎం పార్టీని గెలిపించాల్సిందిగా కోరారు...

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్..మల్కాజిగిరి పార్లమెంటు భారత రాష్ట్ర పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం డా.ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ లోని పరిమళ నగర్, పల్లె ఎన్క్లేవ్, పల్లె ప్యారడైజ్, మార్కండేయ నగర్ లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కసాం మహిపాల్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, రహీం, శిరీష, మనేమ్మ, పద్మ, యాదగిరి, రమా తులసి, మురళి పంతులు, శోబా రాణి, గోలి శ్రీను, చిన్నారావు, కుమార స్వామి, పద్మ, బేతాళ బాలరాజు, గిరి, యాకయ్య, కుమార్ స్వామి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నవ జాత శిశు మరణాలు తగ్గించాలి

- ప్రతి వెయ్యి జననాలకు ఇరవై మరణాలు
- విరించి హాస్పిటల్ డాక్టర్ వన్నాల రాజు





హైదరాబాద్, మేజర్ న్యూస్ :నవ జాత శిశు మరణాలను తగ్గించాల్సిన అవసరం ఉందని విరించి హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ వన్నాల రాజు తెలిపారు. బంజారా హిల్స్‌లో ఉన్న విరించి హాస్పిటల్లో నర్సింగ్ సిబ్బంది కోసం నియోనాటల్ రిససిటేషన్‌పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన వెంటనే ఆక్సిజన్ లేకపోవడం వల్ల (హైపోక్సిక్ ఇస్కీమిక్ ఎన్‌సెఫలోపతి – హెచ్ఐఈ) మెదడు దెబ్బ తింటుందన్నారు. ఇది సాధారణం అయినప్పటికీ, నివారించవచ్చన్నారు. భారతదేశంలో ప్రస్తుతం నవ జాత శిశు మరణాల రేటు ప్రతి వెయ్యి జననాలకు సుమారు 20 మరణాలు ఉన్నాయన్నారు. హైపోక్సిక్ ఇస్కీమిక్ ఎన్సెఫలోపతి (హెచ్ఐఈ) వంటి పరిస్థితులు కారణంగా శిశువు పుట్టిన వెంటనే ఊపిరి పీల్చుకోలేక పోవటం వల్ల నియోనాటల్ మరణాలకు దోహదం చేస్తుందన్నారు. దేశంలో ప్రతి వెయ్యి సజీవ జననాలకు 1.5 మంది పిల్లలు హెచ్ఐఈ ద్వారా ప్రభావితం అవుతున్నారని చెప్పారు.

నవ జాత శిశువుల సంరక్షణకు నర్సింగ్ సిబ్బందికి జ్ఞానంతో పాటు సాంకేతికతను సమకూర్చాల్సి ఉందన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా, నవ జాత శిశు మరణాలను తగ్గించడానికి పుట్టిన క్షణంలో అందించాల్సిన సంరక్షణ నాణ్యతను మెరుగు పరచడానికి జ్ఞానం, నైపుణ్యాలను వ్యాప్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ శిక్షణలో అనేక అంశాలను కవర్ చేశామన్నారు. శ్వాస, హృదయ నాళ స్థిరీకరణ సమర్థవంతమైన నిర్వహణ కూడా ఉన్నాయన్నారు. ఈ వర్క్‌షాప్ ద్వారా నర్సింగ్ సిబ్బంది లైఫ్ సేవింగ్ టెక్నిక్‌లను ప్రాక్టీస్ చేయాల్సి ఉందన్నారు. ఆరోగ్య సంరక్షణలో భాగంగా సిబ్బంది శిక్షణలో కొత్త ప్రమాణాలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ వర్క్ షాప్ నియోనాటల్ కేర్‌ను అభివృద్ధి చేయడంలో రోగుల ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో విరించి హాస్పిటల్స్ నిబద్ధతకు నిదర్శనమన్నారు. విరించి హాస్పిటల్స్ మెడికల్ ఎక్సలెన్స్, ఎడ్యుకేషనల్ సాధికారతలో అగ్రగామిగా ఉందన్నారు. ఈ వర్క్‌షాప్‌కు వివిధ ఆసుపత్రుల నుంచి యాభై మంది నర్సింగ్ నిపుణులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూర్ణ గుగ్గిలం, కిమ్స్ కడిల్స్; డాక్టర్ వద్ది వంశీ కృష్ణ, రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ పాల్గొన్నారు.

# రాన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ క్రికెటర్ల సందడి

- అభిమానులతో ముచ్చట్లు - స్టోర్‌లో షాపింగ్ చేసిన క్రికెటర్లు




హైదరాబాద్, మేజర్ న్యూస్ : సన్ రైజర్స్ హైదరాబాద్‌కు చెందిన స్టార్ క్రికెటర్లు కొండాపూర్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్‌లో ఉన్న ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ 'రాన్' లో మంగళవారం సందడి చేశారు. సన్ రైజర్స్ హైదరాబాద్ రాన్ కు అధికారిక భాగస్వామి. స్టార్ క్రికెటర్లు హెన్రిచ్ క్లాసెన్, అబ్దుల్ సమద్, నితీష్ కుమార్ రెడ్డి, జయదేవ్ ఉనద్కత్, టీ నటరాజన్‌లు అభిమానులతో ఆత్మీయంగా మాట్లాడారు. అభిమానులు అడిగిన ప్రశ్నలకు ఎంతో ఉత్సాహంగా సమాధానాలు చెప్పారు. అనంతరం క్రికెటర్లు షాపింగ్ చేశారు. తమకు కావాల్సిన దుస్తులు తీసుకున్నారు. క్రికెటర్లు షాపింగ్ కు విచ్చేశారని తెలియడంతో క్రికెట్ అభిమానులతో ఆ ప్రాంతం సందడిగా మారింది. అభిమానులతో రాన్ కిక్కిరిసిపోయింది. తమ అభిమాన క్రికెటర్లను చూసి పులకించిపోయారు. సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. రాన్ లో లేటెస్ట్ కలెక్షన్లు స్టోర్ కు విచ్చేసిన వారిని ఎంతగానో ఆకర్షించాయి.

# హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నందమూరి నగర్ లో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు వారి కుమారుడు కాసాని సాయి రాజేంద్ర ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ కేసీఆర్ ని గుర్తు పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసేది బీఆర్ఎస్ అని అన్నారు. ఆరు గ్యారెంటీలంటూ.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమల్లో విఫలమైందని, ఇంటింటికీ వెళ్లి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సూచించారు. ఓట్లు అడిగేందుకు వచ్చే ఆపార్టీ నేతలను నిలదీయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నీటి సమస్య, కరెంటు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. సంక్షేమ పథకాల అమల్లో బీఆర్ఎస్ ది ఒక చరిత్ర అని, దానిని ఎవరూ చెరిపేయ లేరని అన్నారు. కలిసి కట్టుగా పనిచేస్తే చేవెళ్ల ఎంపీ స్థానం బీఆర్ఎస్ దే అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కేసీఆర్ సర్కారు దే అని అన్నారు. అన్నివర్గాల ప్రజలను అక్కున చేర్చుకొని...గొప్పగొప్ప సంక్షేమ పథకాలు అమలు చేసిన పార్టీ బీఆర్ఎస్ అని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన బిజెపి నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన యాదయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై నిన్న రాత్రి తుది శ్వాస విడిచాడు. విషయం తెలుసుకున్న బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ స్థానిక బిజెపి నాయకులతో కలిసి యాదయ్య భౌతికాయాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. బిజెపి డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి , నీలం సంతోష్ లతో కలిసి అంత్యక్రియలకు ఆర్థికస్థాయాన్ని అందించారు.

## కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వాక్ విత్ వాకర్స్ కార్యక్రమం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ప్రగతి నగర్ అంబెడ్ చెరువు లేక్, నిజాంపేట్ ఎన్టీఆర్ పార్క్ లో వాక్ విత్ వాకర్స్ కార్యక్రమం చేపట్టారు. వాకర్స్ కు ఉన్న సమస్యలను తెలుసుకొని ఆ సమస్యలకు సంబంధించిన అధికారులతో మాట్లాడుతూ సమస్యలకు పరిష్కారం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలిపి, హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మీ అందరి మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని దీన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కొలన్ శ్రీనివాస్ రెడ్డి అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రంజిత్ రెడ్డి గెలుపుతోనే చేవెళ్ల అభివృద్ధి : జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్ : చేవెళ్ల లో రంజిత్ రెడ్డి గెలుపుతోనే చేవెళ్ల నలుమూలల అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి జరుగుతుందని శేరిలింగంపల్లి నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి తనయుడు ఆర్యన్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో 124 డివిజన్ ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ కాలనీ కి చెందిన స్వరూపా, ఎల్లమ్మబండ నుండి మైనారిటీ యువ నాయకులు షఫీ బషీర్ తో పాటు సహచర మహిళలు, యువ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, అనిల్ రెడ్డి, సమ్మారెడ్డి, సయ్యద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చిసిన్ క్యాప్సూల్స్‌కు ఏఎన్డీఏ ఆమోదం



హైదరాబాద్, మేజర్ న్యూస్ :యూరిక్ యాసిడ్ మూలంగా వచ్చే రకరకాల్ కండిషన్స్ ను గౌట్ వ్యాధి అంటారు. దీని ద్వారా పెద్దలలో వచ్చే మంటలు, నొప్పిని తగ్గించేందుకు ఉపయోగించే 'కొల్చిసిన్' క్యాప్సూల్స్ ను గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ అభివృద్ధి చేసింది. ఈ క్యాప్సూల్స్ కు యూఎస్ ఫుడ్, డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ ఎఫ్డీఏ) ఏఎన్డీఏ ఆమోదం తెలిపింది. ఈ క్యాప్సూల్స్ 0.6 మిల్లీగ్రాములు ఉంటుంది. ఇది రిఫరెన్స్ లిస్టెడ్ డ్రగ్ (ఆర్ఎల్డీ), మిటిగేర్ క్యాప్సూల్స్ 0.6 ఎంజీ హిక్మా ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్స్ ఎల్ఎల్సీ (హిక్మా)కి బయో ఈక్వివలెంట్, చికిత్సాపరంగా సమానం. గ్రాన్యూల్స్ ఇప్పుడు యూఎస్ ఎఫ్డీఏ నుంచి మొత్తం 64 ఏఎన్డీఏ ఆమోదాలు కలిగి ఉంది. వీటిలో 63 తుది ఆమోదాలు, ఒకటి తాత్కాలిక ఆమోదాన్ని కలిగి ఉంది. ఎంఏటీ ఫిబ్రవరి 2024, ఐక్యూవీఐఏ/ఐఎంఎస్ హెల్త్ ప్రకారం.. కోల్చిసిన్ క్యాప్సూల్స్ ప్రస్తుత వార్షిక యూఎస్ మార్కెట్ సుమారు 55 మిలియన్ల డాలర్లుగా ఉంది. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ గురించి (బీఎస్ఈ: 532482, ఎన్ఎస్ఈ: గ్రాన్యూల్స్) గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, 1991లో స్థాపించబడింది. హైదరాబాదులో ప్రధాన కార్యాలయం కలదు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ ఔషధ సంస్థ. అత్యుత్తమ సౌకర్యాలు, కార్యాచరణ నైపుణ్యం, నాణ్యత, కస్టమర్ సేవలకు నిబద్ధతతో ఉంది.

# పదవ తరగతి పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులు



రాయపోల్, మేజర్ న్యూస్: 2023 -2024 సంవత్సర పదవ తరగతి విద్యార్థులు పరీక్షల ఫలితాలు రాష్ట్ర ప్రభుత్వ విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం మంగళవారం పదవ తరగతి ఫలితాలను వెల్లడించారు. రాయపోల్ మండలం ఫలితాలు కూడా వచ్చాయని మండలంలో మొత్తం 305 మంది విద్యార్థులు ఉండగా 100 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని మండల విద్యాశాఖ అధికారి నర్సమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 6 జిల్లా పరిషత్ పాఠశాలలు,1 కేజీబీవీ పాఠశాల ఉన్నాయి. వీటిలో మొత్తం 305 విద్యార్థులు ఉన్నారు. వీరిలో 305 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. అనాజిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 మంది విద్యార్థులు, బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 82 మంది విద్యార్థులు, రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 76 మంది విద్యార్థులు, రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులు, రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 37 మంది విద్యార్థులు, వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 34 మంది విద్యార్థులు, కేజీబీవీ 39 మంది విద్యార్థులతో కలిపి 305 ఉండగా మండలం మొత్తం 100% ఉత్తీర్ణత సాధించారు. కాగా మండలంలో ఇద్దరు విద్యార్థులు 10 జీపీఏ గ్రేడ్ సాధించారు. వారిలో రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నిఖిత, రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పి.అఖిల 10 జీపీఏ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకువచ్చారు.

# రఘునందన్ రావుకి... ఓటుతోనే బుద్ధిచెప్పాలి

మొదటిపేజీ తరువాయి...

28మంది ఆటో కార్మికులు చనిపోతే రేవంత్ రెడ్డి కి చిమాకుట్టినట్లు కూడా లేదనీ, కనీసం వారి కుటుంబాలను పరామర్శించలేదనీ అన్నారు. కాంగ్రెస్ అసమర్థత తో కరెంటు సరఫరా చేయలేక ఉద్యోగస్తులను షోకాజ్ నోటీసులు, ట్రాన్సపర్ చేస్తూ, సస్పెండ్ చేస్తూ వేధిస్తున్నారన్నారు. ఉద్యోగులు కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలంటే ఓటు తోనే బుద్ధి చెప్పాలనీ.సూచించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 60రూపాయలు ఉన్న పెట్రోల్ డీజిల్ రెట్లు వందకు పెంచారన్నారు. బీజేపీ పేదలకు ఏమి చేయలేదు కానీ పెద్దలు అంబానీ అదానీ లకు దోచిపెట్టిందన్నారు. బీజేపీ వాళ్లకు ప్రచారం చేయడానికి పథకాలు లేక చిత్ర పటలు పంచుతున్నారనీ అన్నారు.రఘు నందన్ రావు సిద్దిపేట అభివృద్ధి నీ అడ్డుకున్నాడనీ,అతనికి మీ ఓటుతో బుద్ధి చెప్పాలనీ కోరారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం



మద్దూర్/దూల్మిట్ట, మేజర్ న్యూస్ : దూల్మిట్ట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నిర్మాణం కోసం దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ మంగళవారం గౌడ కులస్తులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా దూల్మిట్ట గౌడ కులస్తులు దేవాలయ నిర్మాణం కోసం తమ వంతు ఆర్థిక సాయం అందజేసిన చొప్పరి వరలక్ష్మి సాగర్ కి గౌడ సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో... ఆసానికుంట

మొదటిపేజీ తరువాయి...

బొల్లారం మున్సిపల్ లోని సర్వేనెంబర్ 296/7/1, 296/7/2 లో గత మార్చి నెల 19వ తేదీన జిన్నారం తహసిల్దార్, ఆర్డీవో నీటిపారుదల శాఖ, టౌన్ ప్లానింగ్ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.దాదాపు నెల రోజులు గడుస్తున్న ఇంతవరకు ఆసానికుంట కబ్జాలపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ప్రశ్నించారు.అధికారుల తీరుపై అనుమానం వ్యక్తం చేశారు.2013లో కబ్జాకు గురైన స్థలాన్ని తహసిల్దార్ పరిశీలించి కూల్చివేశారని ఆ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొంతమంది నాయకులు అండదండలతో మళ్ళీ కబ్జాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.కాగా తాజాగా జరుగుతున్న పరిణామాలపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కేవలం మామూళ్ల మత్తులో అక్రమార్కులకు అండగా నిలుస్తూ చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు.అంతేకాకుండా కబ్జాదారులు దర్జాగా కబ్జా చేసిన స్థలాల్లో షెడ్లు నిర్మించి ప్లాస్టిక్ రీసైక్లింగ్ పరిశ్రమకు లీజుకు సైతం ఇచ్చారని స్పష్టం చేశారు.దీనిపై మున్సిపల్ అధికారులు సదరు పరిశ్రమకు పన్నులు వసూలు చేయడం లేదన్నారు. దీనివల్ల మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి పడుతుందని అన్నారు.కేవలం అక్రమార్కులకు వంత పాడుతూ ముడుపులు మూటగట్టుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి అన్నారు. నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకోవడం పనిగా పెట్టుకున్నారని ఈ విషయమై కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కబ్జాలపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు.

# అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం మంత్రి దామోదర్ రాజనర్సింహ



కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఎంపిటిసిలు మాజీ సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ గ్రామాలు పట్టణాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం మంత్రి దామోదర్ రాజనర్సింహ మండల పరిధిలోని నల్లంపల్లి ఎస్ ఎస్ పాటిల్ లో నిర్వహించిన మండల స్థాయి విస్తృత సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కర్ ప్రతి కార్యకర్త నాయకులు సమన్వయంతో పనిచేయాలి అని తెలిపారు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుతుంది అని తెలిపారు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో మండల

## సదాశివపేట మండలంలో పదవ తరగతిలో 96% ఉత్తీర్ణత

**-ముగ్గురు బాలికలు 10 జిపిఏ సాధించారు.**
**-9 పాఠశాలలో 100% ఉత్తీర్ణత**
**-డి.అంజయ్యా మండల విద్యాధికారి**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రలో ఈరోజు 10వ తరగతి ఫలితాలు ప్రకటించారు. సదాశివపేట మండలంలో 96% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 732 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరయి పరీక్షలు వ్రాయగా అందులో 702 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 30 మంది విద్యార్థులు ఫెయిలయ్యారన్నారు తొమ్మిది పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించారన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాపూర్, ఆత్మకూర్, పెద్దాపూర్, వెల్టూర్, వెంకటాపూర్, కొల్కుర్, ఆరూర్, కేజీబీవీ సదాశివపేట, బీసీ గురుకుల సదాశివపేట పాఠశాలలు ఉన్నాయన్నారు.10 జీపీఏ సాధించిన ముగ్గురు బాలికలు మేఘన, మహేశ్వరి, సాహితి వీరు బీసీ గురుకుల పాఠశాల సదాశివపేట కు చెందిన విద్యార్థులు. మంచి ఫలితాల కోసం కృషిచేసిన ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మండల విద్యాధికారి డి అంజయ్య అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి - వెంకట్రాంరెడ్డి గెలిస్తేనే మెదక్ అభివృద్ధి

**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోని అభివృద్ధి సాధ్యం కారు గుర్తుకు ఓటు వేసి మెదక్ పార్లమెంట్ వెంకటరామిరెడ్డిని గెలిపించాలని జడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్**



తూప్రాన్ మేజర్ న్యూస్ : మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలిస్తేనే మెదక్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత తూప్రాన్ జడ్పిటిసి రాణి భర్త బసవన్న గారి సత్యనారాయణ గౌడ్ ఓటర్లకు తెలిపారు. మంగళవారం ఆయన పలువురు పార్టీ నాయకులతో కలిసి కోనాయపల్లి పి.బి, మల్కాపూర్ గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పార్టీ కరపత్రాలను ఇస్తూ ఓట్లను అభ్యర్థించారు మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి మంచి వ్యక్తి అని అతను ఎంపీగా గెలిస్తే కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కేంద్రంతోని కొట్లాడి పేద ప్రజలకు న్యాయం చేస్తారని పేర్కొన్నారు, యువకులకు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు గ్రామాలలో తాగునీటి సమస్యను శాశ్వతంగా తీర్చిన కెసిఆర్ ను ఎన్నడూ మరువద్దని, ఆయన తెలిపారు కోనయపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి అక్కడ కూలీలతో సమావేశమై కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయన వెంట ఎన్నికల ప్రచారంలో యావాపూర్ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి కోనాయపల్లి మాజీ సర్పంచ్ కంకణాల పాండు, ఆంజనేయులు గౌడ్ జంగం రమేష్,